కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార్ అవార్డు గ్రహీత

**వాసాల నరసయ్య**



# బాలగేయ

## కుసుమాలు




**డా॥ వాసాల వరప్రసాద్**

M.A., M.Phil., Ph.D.



శ్రీ రాఘవేంద్ర

# 5 కోతి బావ



కోతి బావ వచ్చాడు
కొంటె పనులు చేశాడు
కొమ్మ కొమ్మ తిరిగి తిరిగి
గోలగోల చేశాడు ॥ కోతి ॥

ఇంటి మీది కెక్కాడు
పెంకులెన్నో తీశాడు
చేతికేమి చిక్కక తల
చేతబట్టి కేడ్చాడు. ॥ కోతి ॥

7

# చిలుకమ్మా !



చిలుకమ్మా ! నీవేల
సిగ్గుపడి పోయెదవు ?
చిన్న పక్షులలోన
సింగారివే నీవు ॥ చిలుక ॥

చిలుకవైనందుకే
పలుక గలిగితివేమో
పలుకు పలుకున తేనె
లొలుక బోయుదువేమో ॥ చిలుక ॥

పలుక గలిగిన నీకు
నడక తెలియదో ఏమో!
నడచి నడవని నీదు
నడక ఒక సుందరమే ! ॥ చిలుక ॥

## 18 నడు ముందుకు ..!



నడు ముందుకు నడు ముందుకు
నవభారత బాలకా
నడవవోయి నడవవోయి
నడకలో తడబడకా ॥ నడు ॥

నీవు వర్తమానుడివై
నీవు బుద్ధ దేవుడివై
సత్యాహింసలు భువిపై
స్థాపించుము వేవేగమే ॥ నడు ॥

అశోకుడవు నీవే అయి
అరవిందుడ వీవే అయి
ధర్మము కాపాడవోయి
ధరణిలో పేరొందవోయి ॥ నడు ॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Balageya+Kusumalu**

* * *